

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 15-04-2025 | సంపుటి - 22 | సంచిక - 351 | రూ : 4 | పేజీలు: 8

## అది పూర్తిగా ప్రభుత్వ భూమే

- కంచగచ్చిబౌలి భూమిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టీకరణ
- సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పణ

**దిల్లీ:** కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానిదేనని, అది అటవీ భూమి కాదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో స్పష్టంచేసింది. ఈ భూమి ఎప్పుడూ అటవీ రికార్డుల్లో లేదంది. వివిధ ప్రభుత్వ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ల ద్వారా ఆ భూమిని చదును చేయడం వివాదాస్పదంగా మారడంతో జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును సుమోటోగా విచారించి వెంటనే అక్కడి కార్యకలాపాలపై స్టే విధించడంతోపాటు ఐదు అంశాలకు సమాధానమిస్తూ ఈ నెల 16లోపు అఫిడవిట్

తరువాయి 2లో





## పార్క్‌హయత్ హోటల్‌లో అగ్నిప్రమాదం

- ఆ సమయంలో అక్కడే ఉన్న సన్‌రైజర్స్ జట్టు

**బంజారాహిల్స్ :** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం 8గంటల సమయంలో హోటల్‌లోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు, పెద్ద ఎత్తున పొగ వ్యాపించాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అదే హోటల్ ఐదో అంతస్తులో ఉండటంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. అగ్నిమాపక అధికారి సాయిరెడ్డి నేతృత్వంలోని బృందం ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పింది. రెండుగంటల తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. స్పా గదుల్లో షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండొచ్చని అగ్నిమాపక అధికారి చెప్పారు.

## భూవివాదాలకు ఇక చెల్లు

### భూ భారతితో అది సాధ్యం

- అమలు బాధ్యత రెవెన్యూ సిబ్బందిదే
- నాటి పాలకులు వారిని దోషులుగా చిత్రీకరించారు.. నాటి ముఖ్యమంత్రి ఎలా దూషించారో చూశారు
- రెవెన్యూశాఖపై సృష్టించిన అపోహల్ని తొలగించుకునేలా పనిచేద్దాం : సీఎం రేవంత్‌రెడ్డి
- పోర్టల్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

2లో




## రష్యా కావాలని చేసిన దాడి కాదది

* పొరపాటున జరిగింది: ట్రంప్

**వాషింగ్టన్ :** ఉక్రెయిన్ నగరం సుమీపై రష్యా చేసిన క్షిపణి దాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. అదే సమయంలో అది పొరపాటున జరిగిన దాడిగా పేర్కొన్నారు. "దాడి దారుణం. పొరపాటున జరిగిందని నాకు చెప్పారు. అయితే అది భయంకరమైందే. యుద్ధం

తరువాయి 2లో





## మహిళా సెలబ్రిటీల రోదసియాత్ర..!

- బృందంలో బెజోస్ కాబోయే సతీమణి కూడా
- బ్లూ ఆరిజిన్ సంస్థ వినూత్న ప్రయోగం

2లో

## మళ్లీ అమెరికాకు మన రొయ్య...

- ఎగుమతికి సిద్ధంగా 30 వేల నుంచి 40 వేల టన్నులు
- 100 కౌంట్ రొయ్యలకు కిలోకు రూ.220 నుంచి రూ.230
- 30, 60 కౌంట్ రొయ్యకు నామమాత్రపు ఊరట
- సుంకాలకు ముందున్న ధరలతో పోలిస్తే రూ.40 తక్కువే

2లో



## ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకం

- ఇక ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందించాం
- కాంగ్రెస్ సామాజిక న్యాయానికి కట్టుబడి వర్గీకరణ పూర్తిచేసింది: ఉత్తమ్

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని, ఇక వెంటనే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పోస్టులు నోటిఫై చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి,

తరువాయి 2లో





## రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్‌కు ఘన నివాళి

- పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు

**హైదరాబాద్, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ :** రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై ఉన్న డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌తో

తరువాయి 2లో

## అంబేడ్కర్ అందరివాడు

- ఆయన ఏ ఒక్క వర్గానికో ప్రతినిధి కాదు
- అసమానతలపై యుద్ధం చేసిన యోధుడు
- పీ4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలన
- అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం మళ్లీ తెస్తాం
- రాజ్యాంగ నిర్మాత జయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు
- రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు శంకుస్థాపన

2లో



# అది పూర్తిగా ప్రభుత్వ భూమే...

(మొదటిపేజీ తరువాయి)

దాఖలు చేయాలని ఆదేశించింది. 1.అటవీ భూమిగా చెబుతున్న ప్రాంతంలో చెట్లను కొట్టేయడంతోపాటు ఇతరత్రా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితి ఏమొచ్చింది? 2.రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న అభివృద్ధి కార్యకలాపాలకు పర్యావరణ ప్రభావ మదింపు ధ్రువపత్రం ఉందా? 3.చెట్ల నరికివేతకు అటవీ, ఇతర స్థానిక చట్టాల కింద అవసరమైన అనుమతులు ఉన్నాయా? 4.సుప్రీంకోర్టు ఉత్తర్వుతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీలో అటవీ ప్రాంతాల గుర్తింపు అంశాలతో సంబంధం లేని అధికారులను ఎందుకు నియమించారు? 5.ఇప్పటివరకు కొట్టేసిన చెట్లను ప్రభుత్వం ఏంచేసింది?అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నిర్దేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా అఫిడవిట్ దాఖలుచేసింది. ''అది ఎప్పుడూ అటవీభూమిగా లేదు. పూర్తిగా ప్రభుత్వ భూమి. రెండు దశాబ్దాలుగా న్యాయవివాదం కొనసాగడంతో ఖాళీగా వదిలేయడంతో చెట్లు పెరిగాయి. ప్రభుత్వ కార్యకలాపాల విస్తరణకు ఇది ఉత్తమమైన ప్రాంతం. ఈ భూమిపై వివాదంలేదు. ప్రభుత్వం అభివృద్ధి చేస్తే పెట్టుబడులను ఆకర్షించి వేగంగా ఉద్యోగాల సృష్టికి వీలవుతుంది. ఈ భూమి ఓపెన్‌గా ఉండటంతోనే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జంతువులు వచ్చిపోతున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీ, ఇదీ కలిపి ఉన్న 2వేల ఎకరాల్లో జంతువులు తిరుగుతుంటాయే తప్ప ఇక్కడ వాటికి ఆవాసం లేదు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాక వాటికి ఇబ్బంది కల్గించకుండా చర్యలు చేపడతాం. ఇక్కడ కొట్టేసిన చెట్లు నిషేధిత విభాగంలోకి రావు. అవసరమైతే వాటికోసం ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి మొక్కలను పెంచుతాం'' అని ప్రభుత్వం వివరించింది.

## ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి)



ఎస్సీ వర్గీకరణ మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సామాజిక న్యాయం కల్పించేందుకు అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన జయంతి సందర్భంగా ఈ నెల 14(సోమవారం) వర్గీకరణ అమల్లోకి తీసుకువచ్చామని.. ఇది చరిత్రాత్మక దినంగా ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తీసుకువస్తూ జారీ చేసిన ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చామని వెల్లడించారు. గవర్నర్ ఆమోదం, వర్గీకరణ ఉత్తర్వులు, రోస్టర్ విధానం, విధివిధానాలు, తెలంగాణ సబార్డినేట్ సర్వీసు నిబంధనల సవరణకు సంబంధించి వేర్వేరు ఉత్తర్వులు జారీచేశామన్నారు. సోమవారమిక్కడ సచివాలయంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్, ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్, ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం భారాసకు పేటెంట్‌గా ఉందని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్నపుడు వర్గీకరణ ఎందుకు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి వర్గీకరణ చేసిందన్నారు. ''సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా, రాష్ట్రాలకే అధికారాలు కట్టబెడుతూ తీర్పు ఇచ్చిన 23 గంటల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేస్తామని శాసనసభలో ప్రకటించారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. ఉపసంఘం పంజాబ్, హరియాణా, తమిళనాడులో అమలవుతున్న వర్గీకరణను అధ్యయనం చేసింది. ఎస్సీల్లోని 59 కులాల వెనుకబాటుతనంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ ప్రభుత్వ విభాగాలు అందించిన విద్య, ఉద్యోగ సమాచారాన్ని పూర్తిగా అధ్యయనం చేసి, ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించింది. 2026 జనాభా లెక్కల్లో ఎస్సీల జనాభా ఎంత ఉంటే.. అంతే స్థాయిలో రిజర్వేషన్లు పెంచుతాం. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కొత్తగా ప్రకటనలు ఇవ్వబోమని ప్రకటించాం. తాజాగా ఆ ప్రక్రియ పూర్తయినందున త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విభాగాధిపతులతో సమావేశమై ఉద్యోగ ఖాళీలు గుర్తించి, వాటిని నోటిఫై చేస్తూ ముందుకు వెళ్తాం'' అని ఉత్తమ్ తెలిపారు.

*** అన్నివర్గాలు ఉన్నతస్థాయికి వచ్చేలా..: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

''అంబేద్కర్ స్ఫూర్తితో అన్నివర్గాలు ఉన్నతస్థాయికి వచ్చేలా బలోపేతం చేసేందుకు వర్గీకరణ అమలు చేస్తున్నాం. ఏకసభ్య కమిషన్ 8వేల అప్పీళ్లు పరిశీలించి, పూర్తిస్థాయి అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. 2025 ఫిబ్రవరి 4న వర్గీకరణ బిల్లు, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తూ ప్రభుత్వం ఆ రోజును సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పువెలువడిన ఎనిమిది నెలల్లోనే 30 ఏళ్ల పోరాటాలు, డిమాండ్‌ను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడింది. ఈ వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదు''అని మంత్రి దామోదర్ తెలిపారు.

## మహిళా సెలబ్రిటీల రోదసియాత్ర!

వాషింగ్టన్: అమెరికాకు చెందిన వ్యాపార దిగ్గజం జెఫ్ బెజోస్ రోదసిలో ఒక వినూత్న ప్రయోగాన్ని చేపట్టారు. మహిళా సెలబ్రిటీల బృందంతో అంతరిక్ష యాత్ర నిర్వహించారు. వీరిలో ఆయన కాబోయే సతీమణి లారెన్ శాంచెజ్ కూడా ఉన్నారు. న్యూ షెపర్డ్ వ్యోమనౌక ద్వారా ఈ యాత్ర సాగింది. పశ్చిమ టెక్సాస్ నుంచి ఇది ఆరంభమైంది. ఈ వ్యోమనౌక నింగిలో 107 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. 11 నిమిషాల పాటు సాగిన ఈ యాత్రలో.. పర్యాటకులంతా కొన్ని నిమిషాల పాటు భారరహితస్థితిని ఆస్వాదించారు. అనంతరం ఈ వ్యోమనౌక భూమికి తిరిగొచ్చింది. మొత్తం ఆరుగురు మహిళలు ఈ యాత్రలో పాల్గొన్నారు. వీరిలో శాంచెజ్‌తోపాటు అమెరికన్ గాయని కేథీ పెర్రీ, ప్రముఖ జర్నలిస్టు గేల్ కింగ్, చిత్ర నిర్మాత కెరియాన్ ఫ్లిన్, అమెరికా అంతరిక్ష సంస్థనాసాలో ఇంజినీర్‌గా పనిచేసి, ఆ తర్వాత.. సైన్స్ విద్యను ప్రోత్సహించడానికి సొంత కంపెనీలను ప్రారంభించిన ఐషా బోవ్, ఇతర నక్షత్రాల చుట్టూ తిరుగుతున్న గ్రహాలపై పరిశోధనలు చేసిన అమండా ఎంగుయెన్ ఉన్నారు. బ్లూ ఆరిజిన్ సంస్థకు ఇది 11వ అంతరిక్ష యాత్ర. అమెరికాకు సంబంధించి.. పూర్తిగా మహిళలతోనే యాత్రను నిర్వహించడం ఇదే మొదటిసారి. 1963లో సోవియట్ వ్యోమగామి వాలెంటీనా తెరిష్కోవా ఒక్కరే రోదసిలోకి వెళ్లి వచ్చారు. ఆమె.. రోదసియాత్ర నిర్వహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. ప్రస్తుత యాత్రలో పాల్గొన్న శాంచెజ్.. హెలికాప్టర్ పైలట్, టీవీ జర్నలిస్టుగా కూడా పనిచేశారు. రెండు నెలల్లో ఆమె బెజోస్‌ను పరిణయమాడనున్నారు.

## రష్యా కావాలని చేసిన దాడి కాదది

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభమైనప్పుడు నేను అధికారంలో ఉంటే అసలు ఈ విధ్వంసం జరిగి ఉండేదే కాదు'' అని ట్రంప్ పేర్కొన్నారు. సుమీపై రష్యా ఆదివారం చేసిన క్షిపణి దాడిలో 34 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి అమెరికా అధ్యక్ష రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ రష్యాకు వెళ్లిన రెండు రోజుల అనంతరం ఈ దాడి జరగడం గమనార్హం. ఇదిలా ఉండగా ఉక్రెయిన్ యుద్ధంతో తనకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇది బైడెన్ యుద్ధమని అన్నారు. ''ఈ యుద్ధంలోకి నేను కాకతాళీయంగా వచ్చాను. గత అధ్యక్ష పదవి కాలంలో ఈ యుద్ధం జరగకుండా చూశాను'' అని తెలిపారు.

**వచ్చి ఏం జరుగుతోందో చూడండి: జెలెన్‌స్కీ**

రష్యా చేసిన దాడి వల్ల జరిగిన వినాశనాన్ని ఇక్కడికి వచ్చి కళ్లారా చూడాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కోరారు. ''యుద్ధాన్ని ముగించాలని పుతిన్ ఎప్పుడూ కోరుకోలేదు. మా దేశాన్ని పూర్తిగా నాశనం చేయాలని చూస్తున్నాడు. పుతిన్‌ను నమ్మనని చాలాసార్లు అమెరికా అధ్యక్షుడితో చెప్పాను. దయచేసి ఏవైనా నిర్ణయాలు తీసుకొనే ముందు, చర్చలు చేపట్టేముందు చూడటానికి రండి. దాడులు జరుగుతున్న ఏ నగరంలో అయినా మీరు పర్యటించవచ్చు'' అని జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు

అమరావతి, తాడికొండ, న్యూస్‌టుడే: 'అంటరానితనం, వివక్ష, అవమానాలు, అసమానతల వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని అంబేద్కర్ ముందుకెళ్లారు. సమస్యలపై యుద్ధం చేసిన గొప్ప యోధుడు అంబేద్కర్' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీర్తించారు. భారత ప్రజాస్వామ్యానికి దశ, దిశ నిర్దేశించిన అంబేద్కర్ ఏ ఒక్కరికో, ఏ ఒక్క వర్గానికో ప్రతినిధి కాదు.. మనందరివారు' అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్‌కు 'భారతరత్న' ఇప్పించిన ఘనత తెదేపాదని గుర్తుచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రూ. 102 కోట్లతో సాంఘిక సంక్షేమ వసతిగృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన పీ4 కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించడంతో అంబేద్కర్ గొప్ప వ్యక్తిగా ఎదిగారన్నారు. అదేవిధంగా పేదలకు సంపన్నులు సాయం అందిస్తే వారు ఉన్నతస్థాయికి వెళతారని చెప్పారు. ఆ కుటుంబాన్ని చూస్తే బాధేసింది . ఏ సమాజం అభివృద్ధి అయినా అక్కడి బలహీనవర్గాల పురోగతి మీద ఆధారపడి ఉంటుందని అంబేద్కర్ పేర్కొన్నారని ఆయన స్ఫూర్తితో పేదరిక నిర్మూలనకు పీ4ని తీసుకొచ్చానని చంద్రబాబు తెలిపారు. 'పొన్నెకల్లులోని ఓ దళిత కుటుంబాన్ని కలిసి మాట్లాడా. మూడు కుటుంబాలవారు కేవలం రెండు గదుల్లో నివసిస్తున్నారు. నలుగురు చిన్నారులు, ఆరుగురు పెద్దలు మొత్తం పదిమంది ఉంటున్న ఇల్లు చూసినప్పుడు చాలా బాధేసింది. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వారి సమస్యలు తెలుస్తాయని వాళ్ల ఇంటికి వెళ్లా. పేదలను అభివృద్ధి చేసేందుకు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి. నేను అందరివాడిని. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టాను. ఉక్కు సంకల్పంతో సాధిస్తాను. రాష్ట్రం, 5 కోట్ల ప్రజల కోసం మాట్లాడుతున్నాను. బలహీనవర్గాలను పైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నా. అందులోంచి పుట్టిన ఆలోచనే 'మార్గదర్శి బంగారు కుటుంబం'. ఆర్థికంగా స్థిరపడిన వారు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి సమగ్రాభివృద్ధికి ముందుకు రావాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## మళ్లీ అమెరికాకు మన రొయ్య



అమరావతి: పెంచిన సుంకాల అమలును వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో.. ఆంధ్ర రొయ్యకు మళ్లీ కాస్త ఊపిరొచ్చింది. వందల కంటెయినర్లు మళ్లీ సముద్ర మార్గాన బయల్దేరేందుకు సిద్ధమవుతున్నాయి. దీంతో శీతల గోదాముల్లోని నిల్వలు క్రమంగా ఖాళీ అవుతున్నాయి. అయితే రైతుకు మాత్రం.. సుంకాల ప్రకటనకు ముందున్న ధరలైతే దక్కడం లేదు. 100 కౌంట్‌కు ఇచ్చే ధర గతంలో రూ.240 ఉండగా ఇప్పుడు రూ.230 వరకు లభిస్తోంది. 30 కౌంట్ ధరలో తేడా చాలా ఎక్కువగా ఉంది. సుంకాల ప్రకటనకు ముందు కిలో రూ.470 చొప్పున కొనగా.. ఇప్పుడు రూ.420 నుంచి రూ.430 మాత్రమే ఇస్తున్నారు. వీటికి ధరలు పెంచాలని రైతులు కోరుతున్నారు.

**మధ్యాహ్నం నుంచి కాస్త పెరిగిన ధరలు**

సుంకాల ప్రకటనకు ముందు రైతుల నుంచి కొన్న రొయ్యలు గోదాముల్లోనే ఉన్నాయి. సుంకాల అమలుకు 90 రోజులు గడువు ఇవ్వడంతో వాటన్నింటిని అమెరికాకు ఎగుమతి చేసేందుకు వ్యాపారులు సిద్ధమయ్యారు. ఇవి సుమారు 30 వేల నుంచి 40 వేల టన్నులు ఉంటాయని అంచనా. అంటే సుమారు 3 వేల నుంచి 4వేల కంటెయినర్ల సరకు. ఎగుమతికి వ్యాపారులు సిద్ధమవడంతో రొయ్యల కొనుగోలులో పురోగతి కనిపించింది. సోమవారం ఉదయంతో పోలిస్తే మధ్యాహ్నం నుంచి రొయ్య ధరల్లో కొంతపెరుగుదల కనిపించింది. 30 కౌంట్ రొయ్య ఉదయం కిలో రూ.420 ఉండగా మధ్యాహ్నం తర్వాత రూ.10 పెరిగి రూ.430 అయింది. 25 కౌంట్ రొయ్య కిలో రూ.470 నుంచి రూ.500కి చేరింది. చిన్నకౌంట్ రొయ్యకు కిలోకు రూ.510 పెంచారు.

**ఆక్వా సలహా కమిటీ సమావేశం అర్ధాంతరంగా ముగింపు**

రొయ్యల ధరలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆక్వా సలహా కమిటీ సమావేశం సోమవారం జూమ్ విధానంలో జరిగింది. అప్సడా వైస్ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఉపసభాపతి రఘురామకృష్ణరాజుతోపాటు ఎగుమతిదారులు, రైతు ప్రతినిధులు హాజరయ్యారు. రొయ్యకు ధర పెంచాలని రైతులు కోరగా.. ఇప్పటికిప్పుడు ధరలు నిర్ణయించలేమని ఎగుమతి వ్యాపారులు సమాధానమిచ్చారు. 70% ఉత్పత్తి కొనుగోలు ట్రేడర్ల ద్వారా జరుగుతోందని వివరించారు. రైతుల నుంచి కొనుగోలు చేసేది ట్రేడర్లే అయినా చివరకు చేరేది వ్యాపారులకేనని రైతులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. వ్యాపారులు నిర్ణయించిన ధరకే వారు కూడా కొంటారని.. ప్రతి 15 రోజులకోసారి ధరలు ప్రకటించాలని కోరారు. దీనిపై కొద్దిసేపు వాడీవేడిగా వాదనలు చోటుచేసుకున్నాయి. తాము మిగిలిన వ్యాపారులతో చర్చించి నిర్ణయం వెలువరిస్తామని, ఇప్పటికిప్పుడు ధరలు ప్రకటించలేమంటూ ఎగుమతిదారుల సంఘ ప్రతినిధులు స్పష్టం చేయడంతో సమావేశం అర్ధంతరంగా ముగిసింది. మంగళవారం మరోసారి సమావేశం జరగనుంది.

## భూవివాదాలకు ఇక చెల్లు

హైదరాబాద్: భూవివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగానే తమ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న తపనతోనే ఈ చట్టాన్ని వారికి అంకితం చేస్తోందన్నారు. భూభారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''తెలంగాణ ప్రాంతంలో వందల ఏళ్ల నుంచి భూమి చుట్టూనే పోరాటాలు జరిగాయి. నాడు కుమురం భీం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరాటం చేసినా.. నిజాంకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేసినా భూమితో వారికున్న అనుబంధం నుంచి పుట్టుకొచ్చినవే. ఆ పోరాటాల నుంచి ఏర్పడిన రెవెన్యూ చట్టాలు భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ భావించారు. భూమిపై చర్చ ఎప్పుడొచ్చినా బూర్గుల రామకృష్ణారావు దగ్గరి నుంచి పీవీ నరసింహారావు వరకు చేపట్టిన భూసంస్కరణలే గుర్తుకొస్తాయి. సీలింగ్ చట్టం తీసుకొచ్చి.. జమీందార్లు, జాగీర్దార్ల నుంచి లక్షల ఎకరాలు తీసుకొని పేదలకు ఆత్మగౌరవం తెచ్చేలా పంచింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే. దాదాపు 65 ఏళ్లు 69 లక్షల భూకమతాలకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ సిబ్బందే కాపాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉన్నఫళంగా రెవెన్యూ చట్టాలను మార్చాలని పాలకుల మెదడులో కలిగిన ఆలోచనతో ప్రవేశపెట్టిన ధరణి ఒక పీడకలలా మారింది. ఒక తహసీల్దార్‌పైనే పెట్రోల్ పోసి తగలపెట్టే పరిస్థితి వచ్చింది. ధరణితో వచ్చిన మార్పులు ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమయ్యాయి. సిరిసిల్లలో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఓ మహిళ తన తాళిబొట్టును లంచంగా ఇచ్చింది. ఈ సమస్యలన్నింటికీ రెవెన్యూ సిబ్బందే కారణమని చెప్పి నాటి పాలకులు వారిని దోషులుగా, దోపిడీదారులుగా చిత్రీకరించారు. గత ప్రభుత్వ హయాంలో చట్టాలను కొందరికే చుట్టాలుగా మార్చి వేల ఎకరాలను కొల్లగొట్టే ప్రయత్నం జరిగింది వాస్తవం కాదా? అందుకే మేం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని చెప్పాం. పేదలకు చుట్టంగా ఉండాలనే ఈరోజు నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చాం. కోదండరెడ్డి నేతృత్వంలో వివిధ రాష్ట్రాల్లోని చట్టాలపై అధ్యయనం చేయించాం. నిజాం కాలం నుంచి అమలైన చట్టాలనూ పరిశీలించిన తర్వాతే భూ భారతిని తెచ్చాం. రెవెన్యూ అధికారులు ముందుగా నాలుగు పైలట్ మండలాల్లోని గ్రామాలకు వెళ్లి ప్రజల నుంచి సమాచారం సేకరిస్తారు.

**మీరు ప్రేక్షకులు కాదు.. అతిథులు**

ఖమ్మం జిల్లా పాలేరులో లక్ష మందితో బహిరంగ సభ పెట్టి భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేద్దామని మంత్రి పొంగులేటి అన్నారు. కానీ, ఈ చట్టాన్ని ప్రజల్లోకి చేర్చేది రెవెన్యూ సిబ్బంది కాబట్టి వారినే పిలవాలని సూచించా. అందుకే ఈరోజు మీరు ప్రేక్షకులు కాదు.. అతిథులు. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దొంగలుగానో, దోపిడీదారులుగానో చిత్రీకరించదలుచుకోలేదు. అంతటా ఉన్నట్లు రెవెన్యూశాఖలోనూ ఎవరైనా తప్పు చేయొచ్చు. అంతమాత్రాన శాఖను మొత్తం ప్రజల ముందు దోషిగా నిలబెట్టి.. అవమానించేలా మాట్లాడే విధానానికి నేను వ్యతిరేకం. రెవెన్యూశాఖను అప్పటి ముఖ్యమంత్రి శాసనసభ లోపల, బయట ఎలా దూషించారో మీరు చూశారు. అలాంటి వారిని సమాజానికి దూరంగా పెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మీ ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవం. గ్రామాల్లో ప్రజల దగ్గరికెళ్లి రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు తెలుసుకొని భూముల లెక్కలు పక్కాగా రాద్దాం'' అని సీఎం అన్నారు.

## రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్‌కు ఘన నివాళి

(మొదటిపేజీ తరువాయి)

కలిసి నివాళులర్పించారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తదితరులు నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ నెక్లెస్‌రోడ్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని.. అక్కడ ఏర్పాటు చేసిన గ్యాలరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ 'రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా, భారాస చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటూ కాంగ్రెస్ చేపట్టిన సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాం. దేశంలో కులగణన చేసి దామాషా ప్రకారం సంపద, వనరులు రాజకీయ అవకాశాలను బడుగు బలహీన వర్గాలకు పంచాలని కృషి చేస్తున్న రాహుల్ గాంధీని తిరోగమనవాది అని ప్రధాని మోదీ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పేర్కొన్నారు. నెక్లెస్‌రోడ్డులో రెండేళ్ల కిందట కొలువుదీరిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, మ్యూజియం తిలకించేందుకు తొలిసారిగా సందర్శకులకు అనుమతి ఇవ్వడంతో ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే మొదలైన జనం తాకిడి రాత్రి దాకా కొనసాగింది. గ్యాలరీలో రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అంబేద్కర్‌కు నివాళులర్పించేందుకు వచ్చిన భారాస ఎమ్మెల్సీ కవిత తమను విగ్రహంపైకి అనుమతించాలంటూ కొద్దిసేపు నిరసన తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పటాన్ చెరు, ఏప్రిల్ 14 : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రైతులను కోరారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం వ్యాప్తంగా రైతులకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విజయ్ కుమార్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

*** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయుధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ , ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలసి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ



ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహానీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహానీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని చెప్పారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య, హనుమంతరావు సూపర్డెంట్ , ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, కో కన్వీనర్లు కొప్పరి నవతన్ కుమార్, వేమూరి లక్ష్మి భాయ్, సంభారపు నాగేందర్, కనుకుంట్ల నిర్మల, మెదని లక్ష్మీ బాయి, ఎంట్రీ భార్గవి, కూరపాటి రవీందర్, కమిటీ మెంబర్లు బడిలక పుష్పలత, సిరిమల్లె కుమారస్వామి, కర్ష రత్నకుమారి, రెంటపల్లి మాధవి, గంధం కల్పన, మద్దెల సాయి సుధీర్, కొచ్చర్ల కమలా రాణి, సొల్లు రవి కిరణ్, దాసరి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మోదుగు జోగారావు, సిరిగిరి మురళి, కొప్పుల సంజయ్ మహారాజ్, పాలెపు దుర్గేష్, కుంపటి నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలకు స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసినటువంటి మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, గిరిబాబు, ఆంజనేయులు, కృష్ణ, ప్రవీణ్, సత్యనారాయణ, సోమయ్య, రామచందర్, మధు, కొండలరావు, వెంకన్న, రాజు,జగదీష్ గౌడ్, బాబు, వెంకన్న, రవీందర్, నరేష్, చంద్రయ్య, రాజు, వాసు, కె.వి. రావు, మోహన్ రావు, శ్రీను, నాగేష్, హరీష్, వినయ్, నవీన్, మాధవి రెడ్డి, రాధిక, రాధా, అవనిత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

*** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : భారతదేశ రాజ్యాంగాన్ని, భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ మీదుగా జీడిమెట్ల బస్ డిపో వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం జీడిమెట్ల డిపో దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన తో పాటు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం, సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య లు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలో ఉన్న ప్రజలందరికీ సమానమైన హక్కులు సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యాంగం రాస్తే ఆ రాజ్యాంగానికి మన పాలకులు వాళ్లకు అనుకూలంగా రాజ్యాంగానికి సవరణలు చేసి దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలకు, విద్యా వైద్యం, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని, దేశ సంపద మొత్తం కార్పోరేట్ కంపెనీల యజమానులకు కట్టబెట్టే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, అన్నారు.అనంతరం శ్రీనివాస్ నగర్ లో సిఐటియు సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, డి కరుణాకర్ సిఐటియు మండల నాయకులు కే శీను మల్లారెడ్డి, పాషా, వీరేష్, దుర్గా నాయక్, సాయి, మధు, చంద్రకాంత్ దిగంబర్, మారుతి దీపక్, , ఆటో యూనియన్ నాయకులు ఖలీల్, షఫీ, వజీర్, జహీర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : భారత రాజ్యాంగ నిర్మాత, సామజిక న్యాయ వేత్త డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలో భాగంగా కుషాయిగూడ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. జ్ఞానం, సమానత్వం, స్వేచ్ఛ ఇవి పదాలు మాత్రమే కాదు, ఒక మహానుభావుడు ఈ విలువల కోసం తన బతుకంతా పోరాడాడు వీటి కోసమే అయన జీవితాన్ని అంకితం చేసిండు అయన ఎవరో కాదు డా బి ఆర్ అంబేద్కర్ అని గుర్తుచేశారు..ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, కొత్త రామారావు, సీతారాం రెడ్డి, వెంపల్లి పద్మారెడ్డి, నేమురి మహేష్ గౌడ్, గంప కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, జై కృష్ణ, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు క్యాత దినేష్, కొడకండ్ల యాదయ్య, వాసుదేవ ముదిరాజ్, బాలనర్సింహా వంశరాజ్, సారా అనిల్, యాదగిరి, చల్లా వెంకటేష్, LCT రాజు ముదిరాజ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, జి. కృష్ణ కుమార్, నాలచెరువుల జనార్దన్, దయానంద్, చల్లా సురేష్, బన్నపురం నాగరాజు, భాస్కర్, హనుమంతు, సత్తి, దుసరి శంకర్ గౌడ్, అంజి యాదవ్, శ్యామ్, కార్తీక్, స్వామి, చంద్ర మౌళి, అనిల్ యాదవ్, సంపత్, రాజేష్, సాయి గౌడ్, శ్రీరాములు, బిక్షపతి, ఉల్లిగడ్డ వెంకటేష్, రాంచందర్ గౌడ్, కృష్ణ, నాని, నరేష్, సన్నీ అరుణ్, జగదీష్, టి. బాబు, టి. నర్సింగ్ రావు, శ్రీనివాస్ కాంతారావ్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి పదవిపై ఉన్న యావ.. అభివృద్ధిపై లేదు

- **రాజీనామా చేసి స్వతంత్రంగా బరిలోకి దిగాలని రాజగోపాల్ రెడ్డికి సవాల్**
- **బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం**
- **కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న యావ.. మునుగోడు ప్రాంత అభివృద్ధిపై లేదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. చౌటుప్పల్ మండలం దామెర శివారులోని శ్రీ బాలాజీ గార్డెన్స్ లో చౌటుప్పల్ మున్సిపాలిటీ, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మునుగోడు ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మునుగోడులో తిరిగితే డీజిల్ బొక్క, మళ్లీ గెలవడు అని రాజగోపాల్ రెడ్డి విమర్శించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సొంత డబ్బులతో డీజిల్ పోయించుకుని తిరుగుతున్నానన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రభుత్వం నుంచి వచ్చే జీతం రూ.2.50లక్షలు దండగని, ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాకుండా, 3నెలలు, 6నెలలకోసారి నియోజకవర్గంలో తిరుగుతున్నారని దుయ్యబట్టారు. రూ.570 కోట్ల నిధులు తెస్తే, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసే స్థితిలో ఎమ్మెల్యే లేడని ఆరోపించారు. మంత్రి పదవి పై ఉన్న ప్రేమ మునుగోడు ప్రాంత అభివృద్ధిపై లేదని ఆరోపించారు. మంత్రి పదవి లేకుంటే బతకలేవా అంటూ ఘాటుగా ఆరోపించారు. తాను ఎమ్మెల్యే పదవి చేపట్టి మునుగోడును అభివృద్ధి పథంలో ముందుకు నడిపానన్నారు. చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీలు, చండూరు రెవిన్యూ డివిజన్, గట్టుపల్ మండలం, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశానన్నారు. చౌటుప్పల్ లో పైలాన్ నిర్మాణం, ఎలక్ట్రిక్ డిఈ, ఎస్ టి ఓ కార్యాలయాలు ఏర్పాటు చేశానన్నారు. చౌటుప్పల్ వలిగొండ డబల్ రోడ్డు, 100పడకల ప్రభుత్వాసుపత్రి, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేయించామన్నారు. సొంత డబ్బా కొట్టుకోవడం కాదు, అభివృద్ధి చేసి చూపించాలన్నారు. తాను ఓడిన గెలిచిన ప్రజల్లోనే ఉంటున్నానన్నారు. సొంత బలం ఉంటే బిజెపి పార్టీకి ఎందుకు వెళ్లావు అని రాజగోపాల్ రెడ్డిని ప్రశ్నించారు. ఊసరవెల్లిలా రంగులు మార్చి రాత్రికి రాత్రి కాళ్లు మొక్కి కాంగ్రెస్ కు వచ్చావంటూ ఆరోపించారు. పార్టీకి ద్రోహం చేయడం, పదవికి ద్రోహం చేయడం రాజగోపాల్ రెడ్డికే చెల్లిందంటూ ఆరోపించారు. కుక్క బండి మీద వెళ్తూ.. బండిని మోస్తున్న అనుకుంటుందని, ఈ కుక్క పార్టీలో ఉంటూ పార్టీని మోస్తున్నానని భ్రమ పడుతున్నారని రాజగోపాల్ రెడ్డిని దుయ్యబట్టారు. నోటికి హద్దు అదుపు లేకుండా ఇస్తానుసారంగా మాట్లాడడం రాజగోపాల్ రెడ్డికే చెల్లిందని, కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తారని అనుకున్నాన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ ఆ చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అన్నదమ్ములకు మతిభ్రమించిందని ఆరోపించారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీలతో సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా బలిలోకి దిగమని రాజగోపాల్ రెడ్డికి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే తనతో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్న నమ్మకం లేదని అన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని, రజతోత్సవ వేడుకలను ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించబోతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చలో వరంగల్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, సిలివేరు నర్సింహ్మా, మండల ప్రధాన కార్యదర్శులు అల్మాస్ పేట కిష్టయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ యూత్ మున్సిపల్ అధ్యక్షుడు తొర్పునూరి నర్సింహ్మా గౌడ్, మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ నాయకుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకుడు ఆందోజు శంకరాచారి, మైనార్టీ సెల్ నాయకుడు ఇబ్రహీం, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన జ్ఞాన జ్యోతి. దేశ గమనానికి ప్రతిబింబం.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని జమ్మిగడ్డ లో , కుషాయిగూడ మార్కెట్ వెనుకాల స్వశక్తి ఇండస్ట్రీస్ వద్ద ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని టి ఎస్ ఐ ఐ సి కాలనీ మరియు ఈ సి ఐ ఎల్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి మహేష్ గౌడ్ మనెమ్మా ,రహీమ్ ,గగన్ ,కుమార స్వామి ,చక్రపాణి గౌడ్ అనిల్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్ బీ డివిజన్ లో ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని కే.పి.చ్.బి డివిజన్ కన్వీనర్ గురుప్రసాద్ , బాలాజీ నగర్ డివిజన్ వినోద్ కుమార్ గౌడ్ , నర్వ పవన్ కుమార్ , జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ , బిజెపి కమిటీ సభ్యులు సంయుక్తంగా టెంపుల్ బస్ స్టాప్ ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఏసీబీ శ్రీనివాస్, కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాదవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వరరావు లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున జై భీమ్ నినాదాలు చేశారు. తరువాత 1000 మందికి అన్న అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీకర రావు , పద్మయ్య, కుమార్, డాక్టర్ వంశీ, కట్ట నరసింహారావు,నరేన్, సత్యనారాయణ,రవి సుధా, మధు గౌడ్, శిరీష, కళ్యాణ్, ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, పిడుగు శ్రీనివాస్, వేణుగోపాల్, ప్రేమ్, సూరిబాబు, శేఖర్, కుమార్ స్వామి, రఘురామయ్య, ఎమ్మెస్ రెడ్డి, భగవంతు రెడ్డి, శ్రీను, రేణుక, ఓబయ్య, మహేష్, యాదవ్ రెడ్డి, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్సై ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు,కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడింది

*** కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చౌటుప్పల్ కు మాజీ మంత్రి బాబు మోహన్ రాక



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మాజీ మంత్రి, ప్రముఖ సినీ హాస్య నటులు పి బాబూ మోహన్ ఈనెల 15వ తేదీన మంగళవారం ఉదయం 11 : 30 గంటలకు చౌటుప్పల్ పట్టణంలోని అమ్మా నాన్న అనాధుల ఆశ్రమాన్ని సందర్శించనున్నారు. తన కుమారుడు పి.పవన్ జ్ఞాపకార్థం సమాజంలో పేదరికంతో మగ్గుతున్న దీనులకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రెండు రోజుల క్రితం ప్రారంభించిన పవన్ బాబూ మోహన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యకలాపాల గురించి అక్కడే విలేకరుల సమావేశంలో వివరించడం జరుగుతుంది.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



దమ్మపేట, ప్రజాస్ఫూర్తి: దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా చక్కటి కార్యక్రమం నిర్వహించిన గ్రామస్తులను అంబేద్కర్ యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా సమాజంలో సామాజిక సమానత్వానికి పాటుపడిన మహానుభావుడని ఈ సందర్భంగా రక్తదానం లాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆయన ఆశయాలకు గౌరవం చెల్లించిన్నట్లు అవుతుంది అన్నారు.

## నేటి యువత అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలి...

*** హైకోర్టు అడ్వకేట్ నర్రి స్వామి**



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి :నేటి యువత అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలని హైకోర్టు అడ్వకేట్ నర్రి స్వామి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి నర్రి స్వామి కురుమ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు, సింగం కృష్ణ, దువ్వ నవీన్, ఈసం రామకృష్ణ,చంద్రశేఖర్, శ్రీరామ్, నక్కరాజు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ



ప్రజాస్ఫూర్తి, కాప్రా : శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి విషు సందర్భంగా శ్రీ సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పడిపూజ సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం గణపతి హోమం, అభిషేకములు, అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం మొదలు, భజన అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బెతి సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి అయ్యప్పస్వామి భక్తులు స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి మల అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి, ప్రసాద్, శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ మెంబర్స్, మరి మోహన్ రెడ్డి, కనుకుల రజనీకాంత్ రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, బైరి నవీన్ గౌడ్, మచ్చ శ్రీకాంత్ గౌడ్, బంక వెంకటేష్, రవీందర్ రెడ్డి కాటేపల్లి, కుమారస్వామి, చిత్తారి, నర్సింగ్ రావు , సోమయ్య చారి, సురేంద్ర చారి, మధు, ఆనంద్ యాదవ్,డోలక్ సత్తిబాబు, దుర్గారావు, శ్రీనివాస్, శంకర్, ఆసి రెడ్డి, మహేందర్, శీను, రమేష్, పూజారి వినీత్ శాస్త్రి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం, కైతాపురం, ధర్మోజిగూడెం తదితర గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, భారత దేశ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, దాసోజు భిక్షమాచారి, శాగ చంద్రశేఖర్ రెడ్డి, పొట్టబతిని బాలరత్నం, అల్మాసి పేట గౌతమ్, పక్కిర్ శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు రామశంకర్, పులిగిల్ల శ్రీనివాస్ చారి, రేవెల్లి సత్యనారాయణ, హరి నవీన్, మిరియాల చంద్రమౌళి, జెల్ల లవ కుమార్ గునుగంటి స్వామి గౌడ్, పూజారి నరసింహ, బక్క యాదయ్య, బాతరాజు ఆంజనేయులు, బక్క పాండు గ్రామ నాయకులు బాతరాజు సైదులు, ఊర సృజన్ కుమార్, ఎరుకల స్వామి గౌడ్, చిలువేరు శివ, నత్తి కృష్ణ, చీమకండ్ల మధు, దోర్నాల ప్రశాంత్, దేవరకొండ సైదాచారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం సూరారం డివిజన్ సూరారం ప్రధాన రహదారిలోని డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు, జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ , దళిత సంఘాల ఐక్యవేదిక ముఖ్య సలహాదారులు కిషన్ రావు, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు పెద్ద వెంకట స్వామి, రాజ్ కుమార్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తోకల నగేష్ రెడ్డి, ఎల్లా గౌడ్, కాలే గణేష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు పద్మా,. సాజిద్, దళిత సంఘాల ఐక్యవేదిక ముఖ్య సలహాదారులు గట్టు అశోక్, దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మంగ రాంచందర్, అవిజే జేమ్స్, కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఎల్లయ్య, కోశాధికారి జి.జె. రత్నం, నరసింహ, మాజీ చైర్మన్ మద్దెల సత్యనారాయణ, గట్టు అశోక్, సభ్యులు అమర్ బాబు, భాస్కర్ రావు, ప్రేమ్ కుమార్, అరుణా లతా, స్వరూప, దేవి, శ్యామల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అశోక్, నరహరి, వినోద్, ముప్పిడి వెంకటేష్, పూర్ణచందర్, వెంకటాచలం, దశరథ్, హరిబాబు, ఆనంద్ బాబు, శేఖర్, నర్సింగ్ రావు, పలు డివిజన్లకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల శివాజీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతల శివాజీ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది అల్మాస్ పేట బుచ్చయ్య, భట్టు నర్సింహ, కారోబార్లు మాల్గ వేణు, గుండెబోయిన శ్రీశైలం, హరికృష్ణ, కె నర్సింహ్మా, లింగోజిగూడెం బిజెపి మాజీ సర్పంచ్ రమణగోని శంకర్, సుర్వి రామయ్య, కుమ్మరి ఇస్తారి, ఎర్ర నర్సింహ్మా, ఎర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట లో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి లు పాల్గొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎస్సీ కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, రాజీవ్ గృహ కల్ప, ప్రగతి నగర్, బాచుపల్లి, బౌరంపేట్ లోని ఇందిరమ్మ కాలనీ లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు , మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి



యాదాద్రి భువనగిరి ప్రజా స్ఫూర్తి : సోమవారం భువనగిరి పట్టణం లోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద గుర్రాల ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీమ్ యాత్ర వచ్చిన కార్యకర్తలు కు మజ్జిగ పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా కుంభం కీర్తి రెడ్డి మరియు గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతు గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమలొ చేస్తున్న ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# కానిస్టేబుల్ తప్పు లేదు.. బాలానగర్ ప్రమాద ఘటనపై డీసీపీ వివరణ

హైదరాబాద్: ట్రాఫిక్ తనిఖీలను తప్పించుకునే ప్రయత్నంలో ఓ వ్యక్తి మృతి చెందగా.. అందుకు ట్రాఫిక్ పోలీసులే కారణమని ఆరోపిస్తూ వారిపై స్థానికులు, కుటుంబ సభ్యులు దాడికి యత్నించడం ఆదివారం హైదరాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిన సంగతి తెలిసిందే. బాలానగర్‌లో జరిగిన ఈ ప్రమాద ఘటనపై తాజాగా డీసీపీ వివరణ ఇచ్చారు. "ట్రాఫిక్ కానిస్టేబుల్ గోపాల్ చలాన్ల వసూలు కోసం జోషుబాబును ఆపబోయాడు.. బైక్‌పై వెళ్తున్న అతడు.. తప్పించుకునే ప్రయత్నంలో మరో బైక్‌ను ఢీ కొట్టాడు. అంతలోనే ఆర్టీసీ బస్సు అతడిని ఢీ కొట్టడంతో మృతి చెందాడు. ఈ ఘటనపై కొన్ని వార్తా సంస్థలు, సామాజిక మాధ్యమాల్లో




దుష్ప్రచారం చేస్తున్నారు తనిఖీల సమయంలో కానిస్టేబుల్ గోపాల్ మద్యం తాగి ఉన్నాడనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. ఘటనకు సంబంధించి సీసీ ఫుటేజీని మృతుడి బంధువులకు చూపించాం. అందులో బైక్ రైడర్‌పై కానిస్టేబుల్ దాడి చేసినట్లు ఎక్కడా కనిపించలేదు. ఘటనపై ప్రస్తుతం సమగ్ర దర్యాప్తు చేస్తున్నాం. విచారణ అనంతరం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం" అని డీసీపీ వివరించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి: అనగారిన వర్గాల ప్రజల బానిస సంకెళ్ళను తెంచి, దేశ ప్రజలకు,స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం, మనుషులందరూ సమానులే అని, సమాన హక్కులు కల్పించిన మహనీయుడు, ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనల్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు దరిపల్లి అనంత రాములు ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ , కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్, రెయిన్బో సంస్థ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ స్వయంగా పూర్ణగిరి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



యాదాద్రి భువనగిరి , ప్రజా స్ఫూర్తి : భువనగిరి మండలం నమత్ పెల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ స్వయంగా పూర్ణగిరి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో కళ్యాణంలో పాల్గొని దర్శనం చేసుకున్న యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్కా సురేష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మాటూరీ అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు మట్ట ఆంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, బబ్బూరి శంకర్ బూత్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త పబ్బతి ఉప్పలయ్య. రమేష్. జంగయ్య, సత్యనారాయణ, రమేష్ ,నగేష్, నగు క్రాంతి కుమార్ ,నాగు నగేష్, మట్ట బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బోనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళాలు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్ పట్నం శ్రీనివాస్ విచ్చేసి వారు అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అలాగే వారు సాధించిన ఘనతను వివరించడం జరిగింది. అలాగే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాటూరీ అనిల్ గౌడ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పడమటి మాణిక్యం రెడ్డి సీనియర్ నాయకులు క్యాసని శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు ఎలకొండ రాజశేఖర్ రెడ్డి, వల్లపూ సతీష్, శివ శంకర్, సుధాకర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్. షిరిడిహిల్స్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రుద్ర అశోక్. వేణు యాదవ్, మహేందర్, హనుమంతు, సాయిలు యాదవ్, యాదగిరి, యాకయ్య, డప్పు రామస్వామి, నరేష్, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశమున్నట్లు పేర్కొంది. పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి. మరోవైపు పగటి ఉష్ణోగ్రతలు కూడా రానున్న మూడు రోజులపాటు పెరుగుతాయని, రెండు నుంచి మూడు డిగ్రీల మేర పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి జయంతి ఉత్సవాలు



బొమ్మలరామారం, ప్రజాస్ఫూర్తి : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని సోమవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ మహాశయుడు ఇచ్చిన రాజ్యాంగం లోని హక్కులను ఉపయోగించుకొని స్వేచ్ఛ సమానత్వం రాజకీయ రంగాలలో ముందుకు సాగాలని యువకులు విద్య రంగల్లో రాణించి మేధాశక్తిని, ఆలోచన శక్తిని పెంపొందించుకుని అన్యాయాలు బానిసత్వం వంటి వాటిని ప్రశ్నించడం నేర్చుకోవాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఈశ్వర్ గౌడ్, జిల్లా కార్యదర్శి వేముల నరేష్, మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్,రామా గౌడ్, సాయికుమార్, శ్రీనివాస్ గౌడ్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




ఆలేరు, ప్రజా స్ఫూర్తి : బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ రాష్ట్రప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దిన శరణ్య స్వచ్ఛంధ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మున్సిపల్ కార్మికులను సన్మానించి,మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వంలో అంబేడ్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం: ఖర్గే

ఢిల్లీ: కేంద్రంలోని మోదీ సర్కార్, ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్రమోదీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. భాజపా-ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగ నిర్మాతకు శత్రువులని కీలక వ్యాఖ్యలు చేశారు. "మోదీ ప్రభుత్వంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం వారికి లేదు. ఆయన వారసత్వంపై పెదవి విరుస్తున్నారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ ఏ డాంగే, వీడీ సావర్కర్‌లు కారణం. ఈ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రజలకు



బహుమతి.. దేశవ్యాప్తంగా కులగణన అవసరాన్ని ఖర్గే నొక్కి చెప్పారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని అన్నారు. "రాజ్యాంగం.. పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం. 2011 జనాభా లెక్కల ప్రకారం కేంద్రం విధానాలను రూపొందిస్తోంది. కానీ, 2021 జనాభా లెక్కల గురించి ఇంతవరకు జాడ లేదు. సాధారణ జనాభా లెక్కలతో పాటు ఏ విభాగంలో ఎంత పురోగతి సాధించామో తెలుసుకోవడానికి కులగణన ఉపయోగపడుతుంది. అందుకే కాంగ్రెస్ తన డిమాండ్ వినిపిస్తోంది" అని అన్నారు.

# కాస్త మేకప్ వేద్దాం!

వేడుకలొస్తున్నాయంటే భలే తలనొప్పండి! మేకప్ వేసుకుంటేనేమో 'ఏంటీ పెళ్లికూతురికి పోటీ ఇస్తున్నావా' అంటారు. వేసుకోకపోతేనేమో... 'నాటు... ఎలా ఉండాలో తెలియదు' అనేస్తారు. ఇంతకీ వేసుకోవాలా వద్దా అని మీమాంసలో ఉంటారు చాలామంది. సహజత్వం మీ రూటైనా... కొన్నిసార్లు సిద్ధం అవ్వాల్సిందేనండీ. కాబట్టి...






వేడుక ఇంట్లోనా బయటా అన్నది తరవాత సంగతి. అందంగా కనిపించాలి అనుకుంటారు ఆడవాళ్లు. అది ఎవరికోసమో కాదు... ఆత్మసంతృప్తికే. ఇక ఎవరైనా 'అరె... భలేగున్నావ్' అన్నారంటే ఆ ఆనందం బోనస్ అన్నట్లే. కానీ ఆ పర్‌ఫెక్ట్ లుక్ రావాలంటే కాస్త మేకప్ టచ్ కావాలి. గంటలకొద్దీ అద్దం ముందు కూర్చోవడం, లేయర్ల మీద లేయర్ల క్రీములు రాయడం మా వల్ల కాదంటారా? 'నో మేకప్' లుక్ బాట పట్టేయండి. మేకప్ వేస్తాం కానీ సహజంగా, హుందాగా కనిపించేలా చేయడం దీని ప్రత్యేకత. ఈ తరం అమ్మాయిలకే అనుకునేరు... ఎవరికైనా నప్పేస్తుంది.

**కొంచెం చాలు...**

'నాకూ మేకప్' మూడేళ్లు నిండాయో లేదో పాప అడగడం మొదలు. నిజానికి 16 ఏళ్ల వరకూ మేకప్ జోలికి వెళ్లనీయకపోవడమే మేలంటారు నిపుణులు. ఇరవై లోపువాళ్లకీ కాస్త కాటుకో, ఐ లైనరో రాసి, బుగ్గలకు కెంపు రంగులద్దితే సహజ అందం ఉట్టిపడుతుంది. ఆ తరవాత వాళ్లకి ఆసక్తి కొద్దో, స్నేహితులను అనుసరించో... కొన్నిరకాల ఉద్యోగాలకు అవసరమయ్యో ఎలాగైతేనేం మేకప్ పరిచయం అవుతుంది. 2040ల్లోపు వారికి చర్మం ఆరోగ్యంగానే ఉంటుంది. కాబట్టి, మినిమల్ మేకప్ సరిపోతుంది. దానికోసం క్రీములన్నీ తెచ్చి ఇంటిని నింపేయాల్సిన పనీలేదు. బీబీ లేదా సీసీ క్రీమ్ సరిపోతుంది. దీన్ని ముఖమంతా పరచుకునేలా రాయాలి. అక్కడక్కడ మొటిమల తాలూకూ మచ్చలు, కళ్లకింద నలుపు వంటివి కనిపిస్తే కన్సీలర్ వాడాలి. సీసీ క్రీమ్ రాస్తే కన్సీలర్ అవసరమూ ఉండదట. కళ్లను తీర్చిదిద్దుతూ కాటుక, ఐలైనర్, మస్కారా పెదాలకు లిప్‌స్టిక్ లేదా లిప్‌గ్లాస్ సరిపోతాయి. చెంపలకు కాస్త బ్లష్ అద్దితే చాలు. ఇక్కడ చర్మతీరుకు తగ్గ షేడ్ వెతుక్కోవడం ముఖ్యం. మరి ఆపై వయసువారికి? 40 దాటాక చర్మంలో తేమ తగ్గుతుంది. ముడతలు, గీతలు వచ్చేస్తుంటాయి. ఈ సమయంలో ఫౌండేషన్, కాంటూర్, పౌడర్ మేకప్ వంటివి వేసినా ముఖంపై గీతలు, ముడతల రూపంలో కనిపిస్తూనే ఉంటాయి. వీళ్లకీ సీసీ క్రీమ్ ఉత్తమ ఎంపిక. ఇది తేమను అందిస్తూనే ముఖంపై మచ్చలనీ దాచేస్తుంది. నచ్చితే కాటుకను ఆశ్రయించొచ్చు. లేత రంగుల్లో లిప్‌గ్లాస్ లేదా టింటెడ్ లిప్‌బామ్ రాసినా హుందాగా మెరిసిపోతారు.

**ఇంతకీ సిద్ధం చేశారా?**

తక్కువో ఎక్కువో ఎంత మొత్తంలో వేసినా మేకప్ మేకప్పే. వాటిలోని రసాయనాలు చర్మానికి హాని చేస్తాయి. కాబట్టి, నేరుగా రాయకూడదు. ముందుగా ముఖాన్ని సిద్ధం చేయాలి. ఇందుకోసం ముఖాన్ని శుభ్రం చేసుకుని, మాయిశ్చరైజర్, పెదాలకు లిప్‌బామ్ తప్పక రాయాలి. వీటిని చర్మతీరుకు తగ్గవి ఎంచుకుంటే మేలు. పగలైతే సన్‌స్క్రీన్‌నీ రాయాలి. ఇక మేకప్ ముఖమంతా సమపాళ్లలో పరచుకోవాలంటే 'ప్రైమర్' కూడా తప్పనిసరే! పొడి, నార్మల్, సెన్సిటివ్ స్కిన్ వాళ్లు క్రీమ్ బేస్‌డ్‌వీ, ఆయిలీ స్కిన్ వాళ్లు జెల్‌దీ ఎంచుకోవాలి. ఆపైనే మిగతావాటి జోలికి వెళ్లాలి. ఒకదాని తరవాత ఒకటి రాయడం ఇదీ కష్టమే అనిపిస్తోందా? అయితే... మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్, బీబీ లేదా సీసీ క్రీమ్ అరచేతిలోకి తీసుకుని కలిపి కూడా రాసుకోవచ్చు. మేకప్ కూడా హుందాగా కనిపించేలా చేసేదే. రోజూ కాకపోయినా అప్పుడప్పుడూ వేసుకోవచ్చు. కాబట్టి, అవసరానికి ప్రయత్నించండి.



# మెడని నిర్లక్ష్యం చేస్తున్నారా?



**ముఖం అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాల క్రీములు, ప్యాక్‌లు వాడతాం. కానీ మెడ భాగానికొచ్చేసరికి నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇరవైల్లో పెద్దగా తేడా తెలియకపోయినా.. వయసు పెరిగే కొద్దీ ఆ ప్రభావం మెడ మీద బాగా కనిపిస్తుంది. మెడ చుట్టూ నల్లటి వలయం, సన్నటి ముడతలు, చిన్న చిన్న పొక్కులతో క్రమంగా చర్మం కాంతి విహీనంగా తయారవుతుంది. ఇలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెడ సౌందర్యాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చు. అవేంటో తెలుసుకుందామా మరి..!**

**ఇలా శుభ్రపరుచుకోవాలి..**

ముఖంపై ఉండే చర్మం కన్నా మెడ చర్మం చాలా పల్చగా, సున్నితంగా ఉంటుంది. అందుకని ఎక్కువ గాఢత కలిగిన సబ్బులను వాడకూడదు. వీలైనంత వరకు రసాయనాలు లేని సబ్బు/ బాడీ వాష్‌లను వాడాలి. అంతేకాదు.. ముఖాన్ని శుభ్రం చేసుకునే ప్రతిసారీ మెడను కూడా శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**స్క్రబ్ వాడాలి**

చెమట వల్ల మెడపై చాలా త్వరగా మురికి చేరుతుంది. అంతేకాదు నిత్యం మనం ధరించే చెయిన్ల వల్ల కూడా మెడ పైన మురికి పేరుకునే అవకాశం ఉంది. సబ్బుతో పైపై మురికి పోయినా, చర్మ రంధ్రాల్లో పేరుకున్న మలినాలు పోవాలంటే స్క్రబ్బర్ తప్పనిసరి. ఇలా జరగకుండా ఉండాలంటే మనం వేసుకునే చెయిన్లను శుభ్రంగా ఉంచుకోవాలి. వారానికి నాలుగుసార్లు స్క్రబ్బర్ వాడాలి.

* బాదం పలుకులని బరకగా పొడి చేసి, కొద్దిగా పాలు కలిపి పేస్ట్‌లా చేసి మెడకు పట్టించాలి. భుజాల నుంచి ముఖం వైపుగా ఐదు నిమిషాల పాటు స్క్రబ్ చేసి, చల్లటి నీటితో కడిగేయాలి. ఐదు నిమిషాలకు మించి స్క్రబ్ చేయకూడదు. ఎందుకంటే అతిగా స్క్రబ్ చేయడం వల్ల పల్చని మెడ చర్మం దెబ్బతినే ప్రమాదం ఉంది.





**నెక్ ప్యాక్!**

ఫేస్ ప్యాక్ వాడుతున్న ప్రతిసారీ మెడకి కూడా ప్యాక్ వేసుకోవడం తప్పనిసరి. బాగా పండిన అరటి పండు, లేదా గుమ్మడి పండు, బొప్పాయి గుజ్జుతో ప్యాక్ వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. వారానికోసారి ఫ్రూట్ ప్యాక్‌లను వాడటం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది.

* పాలమీగడలో పావు చెంచా నిమ్మరసం, చిటికెడు పసుపు కలిపి మెడకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే మెడ చుట్టూ పేరుకున్న నలుపు క్రమంగా తగ్గుతుంది.

**టోనింగ్**

ముఖంపై చర్మానికి టోనర్ వాడేప్పుడు మెడకు కూడా టోనర్ అప్లై చేయడం అలవాటు చేసుకోవాలి. కానీ మెడకి టోనర్ రాసుకునేప్పుడు నేరుగా చేతి వేళ్లతో కాకుండా దూదిని వాడాలి.

# తగ్గనున్న రుణాల వడ్డీ..!

## రుణ గ్రహీతలకు గుడ్‌న్యూస్ చెప్పిన ఎస్‌బీఐ..!




**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోన్ తీసుకున్న వారికి గుడ్‌న్యూస్ చెప్పింది. రుణాల రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం బ్యాంకు నుంచి వారికి సైతం భారం స్వల్పంగా తగ్గనున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రేపోరేటును తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎస్‌బీఐ రెపో లింక్డ్ లెండింగ్ రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గి 8.25 శాతానికి చేరుకుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్డ్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్)ను 8.65 శాతానికి ఎస్‌బీఐ తగ్గించింది. సవరించిన రేట్లు ఈ నెల 15 నుంచి అమలులోకి వస్తాయని బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా వెల్లడించింది. ఎస్‌బీఐ డిపాజిట్ రేట్లను కూడా 10-25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఏప్రిల్ 15 నుంచి అమలులోకి రానున్నాయి. రూ.3 కోట్ల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం, 1-2 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై వడ్డీ రేటు 10 బేసిస్ పాయింట్లు తగ్గించగా 6.70 శాతానికి చేరనున్నది. 2 నుంచి మూడేళ్ల మెచ్యూరిటీ వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7 శాతానికి బదులుగా 6.90 శాతం వడ్డీ చెల్లించనున్నది. రూ.3 కోట్ల కంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో.. 180 రోజుల నుంచి 210 రోజుల మెచ్యూరిటీ వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.40 శాతానికి చేర్చింది. 211 రోజుల నుంచి ఏడాది లోపు మెచ్యూరిటీ వ్యవధి ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతానికి చేరనున్నది. అలాగే ఒకటి నుంచి రెండేళ్ల కొత్త వడ్డీ రేటు ఇప్పుడు 7 శాతం నుండి 6.80 శాతంగా తగ్గనున్నది. మరోవైపు, 2-3 సంవత్సరాలకు కొత్త వడ్డీ రేటు 7 శాతం నుండి 6.75 శాతంగా ఉంటుంది. అమృత్ వృష్టిలో సాధారణ పౌరులకు 7.05శాతం, సీనియర్ సిటిజన్లకు 7.55శాతం వడ్డీ చెల్లించనున్నది. అదే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సైతం సేవింగ్స్ ఖాతాలపై వడ్డీ రేట్లను తగ్గించింది. 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 2.75 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇతర ప్రైవేట్ రంగ బ్యాంకులతో పోలిస్తే ఇతే అత్యల్పం. రూ.50 లక్షలకు కంటే ఎక్కువ ఉండే నిల్వలపై వడ్డీ 3.25 శాతం చెల్లించనున్నది. తగ్గించిన వడ్డీ రేట్లు ఈ నెల 12 నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. మరో ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.3శాతం వడ్డీని అందించే 400 రోజుల ప్రత్యేక డిపాజిట్ స్కీమ్‌ని ఉపసంహరించుకుంది. ముంబయికి చెందిన బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణ వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దాంతో కొత్త, ప్రస్తుత కస్టమర్లకు సైతం ప్రయోజనం ఉంటుందని తెలిపింది.

# ఫార్మారంగాన్ని తాకిన లే-ఆఫ్స్..

## డాక్టర్ రెడ్డీస్‌లో 25శాతం మంది ఉద్యోగులు ఇంటికే..!




**న్యూఢిల్లీ:** ఇటీవల కాలంలో కంపెనీల్లో లే-ఆఫ్స్ పెరిగాయి. ఐటీ కంపెనీలతో పాటు వివిధ రంగాల్లోనే కనిపించిన ఈ లేఆఫ్స్ ఫార్మారంగాన్ని తాకాయి. హైదరాబాద్‌కు చెందిన ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ సైతం పలువురు ఉద్యోగులను ఇంటికి పంపబోతున్నది. కంపెనీ 25శాతం వరకు ఖర్చులు తగ్గించుకోవాలని భావిస్తున్నది. ఈ క్రమంలో ఖర్చులను తగ్గించుకునేందుకు ఎక్కువగా వేతనాలు పొందుతున్న ఉద్యోగులను రాజీనామా చేయాలని కోరినట్లుగా సమాచారం. ప్రస్తుతం కంపెనీలో ఉన్న మొత్తం ఉద్యోగుల్లో 25శాతం మందిని తగ్గించాలని కంపెనీ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కంపెనీ సీనియర్ లెవెల్ ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఇందులో ఏటా రూ.కోటిపైగా వేతనాలు అందుకుంటున్న ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తున్నది. అలాగే, ఆర్‌అండ్‌డీ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగుల్లో 50-55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వ్యక్తులను సైతం స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవాలని కోరినట్లు తెలుస్తున్నది. దాదాపు 400 మంది ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు కంపెనీ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఫార్మా దిగ్గజానికి మార్కెట్ క్యాప్ దాదాపు రూ.92వేలకోట్లుగా ఉన్నది. ఈ నెల ప్రారంభంలో ఆదాయపు పన్ను కమిషనర్ హైదరాబాద్ విభాగం నుంచి కంపెనీ రూ.2,395కోట్లకు సంబంధించి డిమాండ్ నోటీసు అందుకుంది. 2022లో కంపెనీ చేపట్టిన విలీన ప్రక్రియకు సంబంధించి ఎందుకు పన్ను వేయకూడదో చెప్పాలంటూ ఐటీ అధికారులు నోటీసులు పంపారు. అయితే, లే-ఆఫ్స వ్యవహారంపై డాక్టర్ రెడ్డీస్ ఇంత వరకు అధికారికంగా స్పందించలేదు.

# భారత్‌లో డీజిల్‌కు డిమాండ్ తగ్గుతోంది..!




**న్యూఢిల్లీ:** ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో డీజిల్ డిమాండ్ తగ్గింది. ఆర్థిక వ్యవస్థ మందగమనం, క్లీన్ ఎనర్జీ వినియోగం పెరగడమే డీనికి ప్రధాన కారణం. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ విడుదల చేసిన తాత్కాలిక డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు) డీజిల్ వినియోగం కేవలం రెండుశాతమే పెరిగి 91.4 మిలియన్ టన్నులకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24లో 4.3శాతం, 2022-23లో 12.1శాతం కంటే తక్కువగానే ఉన్నది. భారతదేశంలో ఉపయోగించే చమురులో 40 శాతం డీజిల్‌దే. గత కొన్ని సంవత్సరాల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో డీజిల్ వినియోగం తగ్గుతూ వస్తున్నది. పెట్రోల్‌తో పోలిస్తే డీజిల్ వినియోగం తగ్గడానికి ప్రధాన కారణం ఎలక్ట్రికల్ వాహనాలే కారణమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఢిల్లీ, ముంబయి వంటి నగరాల్లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహిస్తున్నారు. టైర్-2, టైర్-3 నగరాల్లోనూ ఈ-రిక్షాల వాడకం పెరిగింది. దాంతో పట్టణ ప్రజారవాణా వ్యవస్థలో డీజిల్ వినియోగం తగ్గుతూ వస్తున్నది. అలాగే, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్ వంటి కంపెనీలు సైతం ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగిస్తున్నాయి. పెట్రోల్ వినియోగం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులకు చేరగా.. ఎల్‌పీజీ డిమాండ్ 5.6 శాతం పెరిగి 31.32 మిలియన్ టన్నులకు చేరుకుంది. విమానయాన రంగంలో 2024-25లో జెట్ ఇంధన వినియోగం దాదాపు 9 శాతం పెరిగి దాదాపు 9 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా. నాఫ్తాకు డిమాండ్ 4.8 శాతం తగ్గి 13.15 మిలియన్ టన్నులకు చేరుకోగా, ఇంధన చమురు వినియోగం దాదాపు ఒక శాతం తగ్గి 6.45 మిలియన్ చేరింది. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులకు చేరుకుంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగింది. లూబ్రికెంట్స్, గ్రీజ్ డిమాండ్ 12.3 శాతం పెరిగింది.

# ధోనీ మ్యాచ్ విన్నింగ్ పర్ఫార్మెన్స్..

## ఊపిరి పీల్చుకున్న సీఎస్కే ఫ్యాన్స్

**కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రాణించడంతో ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు.. రెండో విజయాన్ని సాధించింది. ఐదు ఓటముల తర్వాత ఈ గెలుపును కైవసం చేసుకుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. 167 పరుగుల లక్ష్యాన్ని సీఎస్కే.. మరో 3 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ధోనీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో గెలిచినా.. సీఎస్కే మాత్రం పాయింట్స్ టేబుల్‌లో పదో స్థానంలోనే ఉంది.**

**లక్నో:** ఐదు సార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్.. ఐపీఎల్ 2025లో వరుస పరాజయాలకు బ్రేక్ వేసింది. ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో గెలిచి ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన సీఎస్కే.. ఎట్టకేలకు మరో విజయం సాధించింది. సోమవారం (ఏప్రిల్ 14) రోజు లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఫస్టు బౌలింగ్ చేసి లక్నోను కట్టడి చేసింది సీఎస్కే. ఆ తర్వాత మహేంద్ర సింగ్ ధోనీ.. మ్యాచ్ విన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ఈ ఎడిషన్‌లో రెండో విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్‌తో, కీపింగ్‌తో ఆకట్టుకున్న ధోని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సీఎస్కే.. బౌలింగ్ ఎంచుకుంది. దీంతో లక్నో సూపర్ జెయింట్స్ ఫస్టు బ్యాటింగ్‌కు దిగింది. అయితే ఈ టోర్నీలో ఇప్పటివరకూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయని.. రిషభ్ పంత్ ఈ మ్యాచ్‌లో ఫర్వాలేదనిపించాడు. 49 బంతుల్లో 63 రన్స్ చేసిన రిషభ్ పంత్.. జట్టుకు పోరాడే స్కోరు అందించాడు. దీంతో లక్నో సూపర్ జెయింట్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 166/7 పరుగులు స్కోరు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో మతీశ పథిరన 2, రవీంద్ర జడేజా 2 వికెట్లు పడగొట్టగా, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ ఒక్కో వికెట్ తీశారు.

అనంతరం 167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. మరో 3 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. ఈ మ్యాచ్‌తో ఐపీఎల్‌లో డెబ్యూ చేసిన ఆంధ్రప్రదేశ్ కుర్రాడు.. షేక్ రషీద్ (19 బంతుల్లో 27 రన్స్) రాణించాడు. రచిన్ రవీంద్ర (22 బంతుల్లో 37 రన్స్), శివమ్ దూబె (37 బంతుల్లో 43 రన్స్ నాటౌట్)లు రాణించారు.



వింటేజ్ ధోనీని గుర్తుకు తెచ్చిన మహీ.. 11 బంతుల్లో 26 రన్స్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

దీంతో ఐదు వికెట్లు కోల్పోయి సీఎస్కే విజయం సాధించింది. ఈ టోర్నీలో రెండో విజయాన్ని నమోదు చేసింది. అటు హ్యాట్రిక్ విజయాలు సాధించిన జోరు మీదున్న లక్నో.. సీఎస్కేతో ఓడి పాయింట్ల పట్టికలో నాలుగో ప్లేసులో నిలిచింది.

# రెండోసారి అతడి తప్పేమీ లేదు..

## రిఫరీపై మండిపడిన గవాస్కర్

**ముంబై:** ఐపీఎల్ ప్రతి సీజన్‌లో కొందరు ఆటగాళ్లు తమ మెరుపు బ్యాటింగ్‌తో హైలెట్ అవుతారు. మరికొందరేమో సంచలన బౌలింగ్‌తో వార్తల్లో నిలుస్తుంటారు. అయితే.. 18వ సీజన్‌లో మాత్రం దిగ్వేశ్ రథీ 'నోట్‌బుక్ సెలబ్రేషన్'తో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. ప్రతి మ్యాచ్‌లో వికెట్ తీసున్న ఈ కుర్రాడు.. ఆపై తనదైన స్టయిల్లో సంబురాలు చేసుకుంటున్నాడు. కానీ, రిఫరీల ఆగ్రహానికి గురవుతూ భారీగా మ్యాచ్ ఫీజు కోల్పోతున్నాడు. అయితే.. రెండోసారి రథీకి జరిమానా విధించడం సహేతుకం కాదని రిఫరీపై సునీల్ గవాస్కర్ మండిపడ్డాడు.

'పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య వికెట్ తీసిన రథీ.. అతడికి దగ్గరకు పరుగెత్తుతూ వెళ్లి నోట్‌బుక్ సెలబ్రేషన్ చేసుకున్నాడు. అలా చేసినందుకు జరిమానా విధించడం సరైనదే. కానీ, రెండోసారి అతడు ముంబై ఇండియన్స్ బ్యాటర్ నమన్ ధిర్‌కు దూరంగానే ఉండి నోట్‌బుక్ సెలబ్రేట్ చేసుకున్నా.. ఫైన్ మాత్రం తప్పించుకోలేకపోయాడు. కానీ, రెండోసారి రథీ తప్పేమీ లేదు. అయినా సరే జరిమానా వేయడం నాకు ఆశ్చర్యంగా అనిపించింది.

ఈమధ్య భారత క్రికెటర్లు కరీబియన్ ఆటగాళ్లను అనుసరిస్తున్నారు. . కొందరేమో తమ ఫేవరెట్ ఫుట్‌బాల్ ఆటగాళ్ల తరహాలో సెలబ్రేట్ చేసుకుంటున్నారు. అయితే.. నా సూచన ఏంటంటే.. ఎవరినో కాపీ కొట్టడం కాకుండా సొంత స్టయిల్లో సంబురాలు చేసుకుంటే మంచిది. అప్పుడు మీకంటూ ప్రత్యేక గుర్తింపు వస్తుంది' అని ఈ లెజెండరీ ప్లేయర్ అన్నాడు.



### గడ్డి మీద పేరు రాస్తూ..

పాతికేళ్ల దిగ్వేశ్ రథీకి ఇదే మొదటి ఐపీఎల్. అందుకే.. అతడు మైదానంలో ఎంతో ఉత్సాంగా కనిపిస్తుంటాడు. లెగ్ స్పిన్నర్ అయిన రథీ వికెట్ తీయగానే నోట్‌బుక్ సెలబ్రేషన్‌తో అలరిస్తున్నాడు. మొదటిసారి అలా చేసినందుకు 25 శాతం మ్యాచ్ ఫీజు కోల్పోయిన అతడు.. రెండోసారి అదే తప్పిదంతో 50 శాతం ఫీజు పోగొట్టుకున్నాడు. అయితే.. మళ్లీ రిఫరీకి జరిమానా వేసే అవకాశం ఇవ్వకుండా గడ్డి మీద పేరు రాస్తూ సెలబ్రేట్ చేసుకుంటున్నాడీ స్పిన్నర్. అయినా సరే అభిమానులు మాత్రం అతడి స్టయిల్‌ను ఎంతో ఇష్టపడుతున్నారు. ఇప్పటివరకూ 6 మ్యాచుల్లో 8 వికెట్లు పడగొట్టిన ఈ లెగ్ స్పిన్నర్ లక్నో విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# కసితో సాధన చేస్తే తెలంగాణ రెజ్లర్లు కూడా ఒలింపిక్స్‌లో గెలవచ్చు : రవి కుమార్ దహియా



**హైదరాబాద్:** మరింత సాధనతో పాటు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడితే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే సత్తా తెలంగాణ రెజ్లర్లలో ఉందని ప్రముఖ భారత రెజ్లర్, ఒలంపిక్ పతక విజేత రవి కుమార్ దహియా అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ కేసరి కుస్తీ పోటీలను తిలకిచ్చేందుకు వచ్చిన రవికుమార్ దహియా సోమవారం జూబ్లీహిల్స్‌లోని డైమండ్ స్టోర్‌లో సందడి చేశారు. ఇటీవల గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించిన వజ్రాభరణాన్ని రవి కుమార్ దహియా తిలకించారు.

ఈ సందర్భంగా రవికుమార్ దహియా మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ పోటీల్లో భారత తరఫున అత్యధికంగా పతకాలు సాధిస్తున్న క్రీడాకారులు హర్యానా రాష్ట్రం నుంచే వస్తున్నారని అన్నారు. తెలంగాణ, మహారాష్ట్రలో కూడా ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలనే కసి తక్కువగా ఉండడంతో పాటు రాష్ట్ర స్థాయిలో గెలిస్తే చాలు అనే ధోరణిలోనే ఉంటున్నారని తెలిపారు. ఇక్కడి నుంచి కూడా అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా కసితో సాధన చేస్తే త్వరలోనే తెలంగాణ నుంచి కూడా కుస్తీలో ఒలంపిక్ పతక విజేత వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా కుస్తీకి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఫైనల్లో అదరగొట్టిన అల్కరాజ్

## 18వ టైటిల్ కైవసం

**మొనాకో:** టెన్నిస్ యువకెరటం కార్లోస్ అల్కరాజ్ మరో టైటిల్ కొల్లగొట్టాడు. మొనాకోలో జరిగిన మాంటే కార్లో మాస్టర్స్‌లో దుమ్మురేపిన ఈ టాప్ సీడ్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో ఇటలీకి చెందిన లొరెంజో ముసెట్టిని చిత్తుగా ఓడించాడు.

తొలి సెట్ కోల్పోయిన అల్కరాజ్.. ఛాంపియన్ ఆటతో ప్రత్యర్థికి చెమటలు పట్టించాడు. వరుసగా రెండు సెట్లు గెలుపొంది ట్రోఫీని ముద్దాడాడు. దాంతో, ఆరోసారి ఏటీపీ మాస్టర్స్ 1000 టైటిల్ తన ఖాతాలో వేసుకున్నాడీ స్పెయిన్ స్టార్. గత ఏడాది ఇండియన్ వెల్స్ మాస్టర్స్ ట్రోఫీ తర్వాత అల్కరాజ్‌కు ఇదే గర్వించదగ్గ విజయం కావడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. గ్రాండ్‌స్లామ్స్‌తో కలిపి ఇది అతడికి 18వ టైటిల్.



మాంటే కార్లో మాస్టర్స్ టైటిల్ గెలుపొందాక అల్కరాజ్ ఆనందంలో మునిగిపోయాడు. ఈ విజయం తనకు ఎంతో గర్వకారణమని చెప్పాడు. 'ఈ వారం నాకు చాలా కష్టంగా తోచింది. చాలా కఠినమైన పరిస్థితుల్ని ఎదుర్కొన్నాను. ఫైనల్లోనూ తొలి సెట్ కోల్పోయినా మళ్లీ పుంజుకున్నా. ఆత్మవిశ్వాసంతో ఆడి విజేతగా నిలిచాను. అందుకే.. ఈ టైటిల్ గెలవడంతో చాలా గర్వంగా అనిపిస్తోంది. చెప్పాలంటే ఈ నెల మొత్తం నాకు కోర్టులోపలా, కోర్టు బయటా సవాళ్లు ఎదురయ్యాయి. వాటన్నింటినీ అధిగమించి ఇక్కడకు వచ్చాను. నా కష్టం ఫలిచింది. మాంటో కార్లో మాస్టర్స్ టైటిల్ నెగ్గడంతో చాలా సంతోషంగా ఉన్నాను' అని మ్యాచ్ అనంతరం తెలిపాడు అల్కరాజ్.



# హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

**టాకీస్:** 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చిందీ ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోందీ ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.

# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు తమన్నా

టాకీస్: మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.



# తల్లీ తనయులుగా విజయశాంతి, కళ్యాణ్ రామ్

**టాకీస్:** విజయశాంతి, నందమూరి కల్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడానికి ఎలా ఒప్పించారని అడగ్గా..



కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నాం. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ. పాటలు కూడా ఎక్కువ ఉండవు. నిర్మాతలు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడా రాజీపడలేదు.

# ఆలోచించి సినిమా చేస్తా

## నెటిజన్ కామెంట్స్‌కు నిధి ఘాటు రిప్లై

టాకీస్: సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద అప్పుడప్పుడూ నెటిజన్లు ఇబ్బంది పెట్టే కామెంట్లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. కొన్ని సార్లు సెలబ్రిటీలు వాటిని సీరియస్ గా తీసుకుని స్పందిస్తూ ఉంటారు. ఇప్పుడు నిధి అగర్వాల్ కూడా ఇలాగే సీరియస్ గా స్పందించింది. తాజాగా ఓ పేజీలో నిధి గురించి పోస్టు చేశారు. దానిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. నిధి అగర్వాల్ ను శ్రీలీలతో పోలుస్తూ కామెంట్ చేశాడు. శ్రీలీల ఇప్పటికే చాలా సినిమాలు చేస్తోందని.. నిధి మాత్రం ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఏం చేసింది అంటూ ప్రశ్నించాడు. ఈ కామెంట్ కు స్వయంగా నిధి అగర్వాల్ సీరియస్ గా స్పందిస్తూ అతనికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి పడేసింది.

ఆమె స్పందిస్తూ.. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో సినిమా చేశాను. తమిళంలో మూడు సినిమాలు చేశాను. హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. ఆతృతతో సినిమాలు చేయాలని లేదు. ఆలోచించి మంచి సినిమాలు చేయాలని చూస్తున్నాను. నా గురించి నువ్వు అంత -టె-న్షన్ పడకు. నీ పని చూసుకో బ్రదర్' అంటూ కౌంటర్ ఇచ్చింది నిధి అగర్వాల్. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ నుంచి త్వరలోనే హరిహర వీరమల్లు సినిమా రాబోతోంది. దానిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తోంది. ఇది హిట్ అయితే నిధికి మళ్లీ అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంటుంది.



**టాకీస్:** తమన్నా ప్రధాన పాత్రలో అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. విజయవంతమైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా రానున్న చిత్రమే 'ఓదెల 2' ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య జరిగిన కథే ఈ సినిమా అని అన్నారు. మా నాయనమ్మ శివశక్తి. 98 ఏళ్లు జీవించారు. ఆవిడని దగ్గర నుంచి చూశాను. శివశక్తుల గురించి బాగా తెలుసుకొని ఈ కథను రాశాను. కాస్ట్యూమ్స్ కోసం చాలా పరిశోధించాం. తమన్నా ఈ సినిమాలో మేకప్ లేకుండా నటించారు. గ్రాఫిక్స్ హైలైట్ కానుంది. 'ఓదెల రైల్వేస్టేషన్' సమయంలో నేను దర్శకుడిగా బిజీగా ఉన్నాను. అందుకే ఆ సినిమాకు దర్శకత్వం వహించలేకపోయాను. అశోక్ నాకు స్నేహితుడే. ఇలాంటి కథ రాస్తానని నేను కూడా అనుకోలేదు. ఒకేసారి మూడు భాషల్లో విడుదల చేయాలని అనుకున్నాం. తెలుగులో సెన్సార్ అయిపోయింది. మిగతా భాషల్లో

# ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య కథే ఓదెల-2



సెన్సార్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దీన్ని రూపొందించడంలో నిర్మాత ఎక్కడా రాజీ పడలేదు. కాశీలో సినిమాను ప్రకటిద్దాం అని అడగ్గానే ఓకే అన్నారు. కుంభమేళాలో టీ-జర్ లాంఛ్ చేద్దామంటే అంగీకరించారు. అన్నిటికీ చాలా సహకరించారు. సంకల్ప బలంతో మంచి సినిమాను తెరకెక్కించాము కాబట్టే లెక్కలు (బిజినెస్) అన్నీ కూడా సినిమాకు ముందే సెట్ అయ్యాయి. సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు తమన్నా (ఉశపశశర) ఎన్నో నియమాలు పాటించారు. చెప్పులు వేసుకోలేదు. మాంసాహారం తీసుకోలేదు. ఎండలో చెప్పులు లేకుండా నటించారు. సాయంత్రానికి కాళ్లు బొబ్బలు ఎక్కాయి. టీ-మ్‌లోని వారంతా కష్టపడ్డారు. అందరికంటే తమన్నా ఎక్కువ శ్రమించారు' అని చెప్పారు. ఇలాంటి సినిమాను రూపొందించాలంటే సవాళ్లు ఎదురవుతాయేమో అనుకున్నాను. షూటింగ్ మొత్తం ప్రశాంతంగా పూర్తయింది. కుంభమేళాలో ఈవెంట్ జరగడం కూడా దేవుడి దయగానే భావిస్తున్నాం. భవిష్యత్తులో శివుడిపై మరో సినిమా చేస్తాను. నేను నమ్మే సిద్ధాంతాలతో రూపొందిస్తాను' అని సంపత్ నంది తెలిపారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.